కామారెడ్డి పోలీస్ స్టేషన్ తనిఖీ

మాట్లాడుతున్న చైతన్యారెడ్డి

కామారెడ్డి రూరల్, జనవరి 7 : కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఏఎస్పీ చైతన్యారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, బ్లూ కోల్ట్, పెట్రోల్ కార్ డ్యూటీ లను గురించి తెలుసుకొని పలు సూచనలు చేశారు. పీఎస్ పరిధిలో ఉన్న సస్పెక్ట్ షీట్ కలిగిన వ్యక్తులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని సూచించారు. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

బాన్సువాడ, జనవరి 7 : బాన్సువాడలో వీఆర్వో నుంచి ఉద్యోగోన్నతి పొందిన రెవెన్యూ ఉద్యోగులు సబ్ కలెక్టర్ కిరణ్మయిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. టీజీఆర్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఉప తహసీల్దార్ గంగాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, ఉద్యోగోన్నతి పొందిన జూనియర్, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు పాల్గొన్నారు.

పురుగుల మందు దుకాణాల తనిఖీ

నస్రుల్లాబాద్, జనవరి 7 : బీర్కూర్ మండల కేంద్రంలోని పురుగుల మందు దుకాణాలను ఏడీఏ అరుణ మంగళవారం తనిఖీ చేశారు. రైతులు కొనుగోలు చేసిన మందులకు తప్పని సరిగా రశీదులు ఇవ్వాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఏవో కార్తిక్, ఏఈవోలు అనూష, మీన ఉన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

బాన్సువాడ రూరల్/ఎల్లారెడ్డి రూరల్, జనవరి 7 : ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాయబ్ తహసీల్దార్ గంగప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి హన్మాండ్లు, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు శ్రీనివాస్, లక్ష్మణ్, అశ్విన్, దత్తు, శేఖర్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అల్లం మహేందర్‌కు బీజేపీ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ఓబీసీ మండలశాఖ, బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు దేవేందర్, బాల్‌కిషన్, శంకర్, గణేశ్, గజానన్, రమేశ్, శ్రీను తదితరులున్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి

భిక్కనూరు, జనవరి 7 : తెలంగాణ యూనివర్సిటీలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంట్రాక్ట్ అధ్యాపకులకు యూజీసీ పేస్కేల్‌ను అమలు చేయాలని, లేదా రెగ్యులరైజ్ చేయాలని మంగళవారం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీకి వినతిపత్రం అందజేశారు. విశ్వవిద్యాలయ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పున్నయ్య, ప్రొఫెసర్ చంద్ర శేఖర్, సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి ఎల్లోస్, అబ్దుల్ కవి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలి

రాజంపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామారెడ్డిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 7 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్లపై పెద్ద సంఖ్యలో బైఠాయించారు. ఈ నిరసన కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసాపై మాట తప్పిన రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో రైతు నిరసన, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండల శాఖ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, పిప్పిరి ఆంజనేయులు మాట్లాడుతూ.. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం రైతులను మోసం చేసిందన్నారు. రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపీగౌడ్, కౌన్సిలర్లు నజీరుద్దీన్, హఫీజ్ బేగ్, లక్ష్మీనారాయణ, మండల, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీర్కూర్‌లోని కామప్ప చౌరస్తా వద్ద, నస్రుల్లాబాద్‌లోని బాన్సువాడ-బోధన్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు గౌడ్, అఫ్రోజ్, సాయిలు, శంకర్, బాలు, శంకర్, మోసిన్, సాయికుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డి మండలం గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం, రాజాగౌడ్, హంజీనాయక్, గోవింద్‌రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజంపేట్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లవెల్లి అశోక్, నీరడి శంకర్, లింగాల కృష్ణమూర్తి, బాల్‌రాజ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రమేశ్, శ్రీకాంత్, గణేశ్‌నాయక్, ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరులో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రామారెడ్డిలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల జనరల్ సెక్రటరీ బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, రామారెడ్డి మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

మాచారెడ్డి/భిక్కనూరు/రామారెడ్డి, జనవరి 7 : మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం చేయుతనిస్తున్నదని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్వేత, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. భిక్కనూరులోని ఎంపీడీవో కార్యాలయంలో పలువురికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు రమేశ్, నాయకులు పాల్గొన్నారు. రామారెడ్డి మండలం అన్నారంలోని రైతువేదికలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మద్దికుంట, రెడ్డిపేట, అన్నారం గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతిరెడ్డి, తహసీల్దార్ సువర్ణ, ఆర్ఐ రవికాంత్ పాల్గొన్నారు.

బాన్సువాడలో అభివృద్ధి పనులు ప్రారంభం

భూమిపూజ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ సలహాదారు పోచారం, ఎంపీ షెట్కార్

బాన్సువాడ, జనవరి 7 : బాన్సువాడలో నూతనంగా రూ.48 లక్షలతో నిర్మించిన ఎక్సైజ్ భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, ఎంపీ సురేశ్ షెట్కార్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం సుమారు రూ.56 కోట్లతో నిర్మించే అమృత్ 2.0 పథకంలో భాగంగా పట్టణంలో చేపట్టే పలు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, సబ్‌కలెక్టర్ కిరణ్మయి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, పోచారం సురేందర్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ఎక్సైజ్ సీఏ యాదిరెడ్డి, జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్పీ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూ చించారు. పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాలు జరుగకుండా నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాం ఉన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తా..

రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. తాను ఎప్పుడు శాశ్వతం కాదని, తాను చేసిన పనులు మాత్రమే శాశ్వతంగా ఉంటాయని అన్నారు. పట్టణ ప్రజలకు రాబోవు 50 ఏండ్ల వరకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే అమృత్ 2.0 పథకంలోను రూ.56 కోట్లతో తాగునీటి ట్యాంకులు నిర్మించనున్నట్లు తెలిపారు.

ప్రమాదాల నివారణకు అవగాహన

మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, జనవరి 7 : రోడ్డు భద్రతా వారోత్సవాలను బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా రవాణ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ ఎంవీఐలు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు ఎజాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు, రక్తదాన శిబిరం

కామారెడ్డి రూరల్, జనవరి 7 : రోడ్డు భద్రతా వారోత్సవాలో భాగంగా జిల్లా రవాణ శాఖ ఆధ్వర్యంలో నర్సన్నపల్లిలోని ఆర్టీఏ ఆఫీస్‌లో సోమవారం ఉచిత కంటి పరీక్షలు, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. రక్తదానం చేసినవారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వైద్య, రవాణా శాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అఫ్రోజుద్దీన్ అభ్యుదయ పాఠశాల, దోమకొండలో అవగాహన, ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

తగిరంచ శ్రావ్య

మాచారెడ్డి, జనవరి 7 : మాచారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న తగిరంచ శ్రావ్య జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి నర్సింహులు తెలిపారు. ఫరీద్‌పేట గ్రామానికి చెందిన శ్రావ్య ఇటీవల అండర్-19 విభాగంలో నల్గొండ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరపున సత్తా చాటి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రావ్యను కళాశాల ప్రిన్సిపాల్ యాఖినుద్దీన్, అధ్యాపకులు అభినందించారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని సూచించారు.

గాంధారిలో 'ఆడజన్మ' పాట ఆవిష్కరణ

గాంధారిలో పాటను ఆవిష్కరిస్తున్న ఎస్సై ఆంజనేయులు

గాంధారి, జనవరి 7: మండల కేంద్రానికి చెందిన కటికె మోతీలాల్ రచించిన ఆడజన్మ పాట ఆడియోను గాంధారి ఎస్సై ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సంజీవ్ కలిసీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలతో పాటు, ఆడపిల్లలకు జరుగుతున్న అన్యాయాలపై పాటను రచించడం సంతోషకరమైన విషయమని కొనియాడారు. కుల వృతితో పాటు పాటలు, కవితలు రాస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మోతిలాల్‌ను వారు అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

మండల సమాఖ్య సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో సురేందర్

లింగంపేట, జనవరి 7: స్వయం సహాయక సంఘంలోని ప్రతి మహిళా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో సురేందర్ సూచించారు. మండల కేంద్రంలోని సెర్ఫ్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని, వాటితో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో చందర్, ఎంపీడీవో నరేశ్, ఏపీఎం శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు సులోచన, ఆయా గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, సీసీలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది
★నేను చెందపు రఘు తండ్రి చెందపు గంగాధర్, ని॥ ఇ.నెం. 5-93, గ్రా॥ శెట్‌పల్లి, మం॥ మోర్తాడ్, నిజామాబాద్ తెలంగాణ నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. V3766131 గలది. నేను శెట్‌పల్లి నుండి మోర్తాడ్‌కి బైక్ వస్తున్నప్పుడు మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు సంప్ర సెల్: 6305640174
NTZ-338282

CHANGE OF NAME
I, KAVERI GUMMADELLI W/O. GUMMADELLI KONDAIAH (OLD NAME) R/O. H.NO.13-57/7, TOWN AND MDL. BHEEMGAL, DIST. NIZAMABAD. T.S., INDIA HENCE MY NAME CHANGED AS GUMMADELLI SHARADHA W/O. GUMMADELLI KONDAIAH (NEW NAME)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గ్రామ సంఘాల విధివిధానాలపై శిక్షణ

నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయంలో నూతన మ్యాక్స్ చట్టం పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న ఏపీఎం జగదీశ్, సమాఖ్య అధ్యక్షురాలు శాంత, సభ్యులు

నాగిరెడ్డిపేట, జనవరి7 : గ్రామ సంఘాల్లో కొత్తగా చేపట్టే విధివిధానాలపై మండల మహిళా సమాఖ్య సభ్యులకు మంగళవారం ఏపీఎం జగదీశ్ అవగాహన కల్పించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మ్యాక్స్ 1995 చట్టం ఈయేటితో ముగిసి, కొత్త చట్టం అమలు అవుతుందన్నారు. అందుకుగానూ గ్రామ సంఘాల నిర్వహణ తీరు, విధుల వివరాలు, పాలక వర్గ విధులు, బాధ్యతలపై వివరించారు. పాత విధానంలో మండల సమాఖ్య కాల పరిధి ఏడాది ఉండగా.. కొత్త విధానంలో మూడు ఏండ్లు ఉంటుందన్నారు. కొత్త సంఘాలను ఎలా ఎన్నుకోవాలో సభ్యులకు వివరించారు. ప్రతి గ్రామంలో గ్రామ సంఘ భవనాలు, బోర్డుల ఏర్పాటు, అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారుల విధులు, బాధ్యతలు ఎలా ఉండాలో వివరించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, ఆయాగ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యర్శులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 7: మండలంలోని మీసన్‌పల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం ప్రోగ్రాం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు మక్కజొన్న పంటపై అవగాహన కల్పించారు.. కరీంనగర్ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ మాధవీలత రైతులకు పంట సాగుపై పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నదీముద్దీన్, ఏఈవోలు రాజాగౌడ్, ముఖీద్,రవీందర్, సతీశ్,రైతులు పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే కేసులు

నాగిరెడ్డిపేట, జనవరి 7: సంక్రాంతి పండుగ సందర్భంగా దుకాణాదారులు చైనా మాంజా విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డీఆర్డీవో రవికుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు పతంగుల విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించిందని, అతిక్రమించి ఎవరైనా విక్రయిస్తే రూ.లక్ష జరిమానా, ఐదేండ్ల జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

లింగంపేట, జనవరి 7: మండలంలోని శెట్పల్లి, పర్మళ్ల, పోల్కంపేట గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వర్డ్ స్వచ్ఛంద సంస్థ వారు బహుమతులు ప్రదానం చేశారు. 8,9,10వ తరగతి చదువుతున్న బాలబాలికలకు కౌమారదశలో వచ్చే మార్పులపై విడివిడిగా అవగాహన కల్పించారు. అలాగే రక్తహీనత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌తో పాటు బాల బాలికల కోసం ఉన్న చట్టాలపై వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు వరలక్ష్మి, వేణుగోపాల్, సందీప్, వర్డ్ స్వచ్ఛంద సంస్థ మానిటరింగ్ కో-ఆర్డినేటర్ రమేశ్, కౌన్సిలర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

నిజాంసాగర్, జనవరి 7 : ఉమ్మడి నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్, నర్వ గ్రామాలను ఎంపీడీవో గంగాధర్ మంగళవారం సందర్శించారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి మెనూ ప్రకారం చిన్నపిల్లలకు భోజనం, గుడ్లు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తప్పులు లేకుండా పూర్తి చేయాలన్నారు.

పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలి

బాన్సువాడ టౌన్, జనవరి 7 : కార్మిక శాఖలో పేరుకుపోయిన పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు డిమాండ్ చేశారు. బాన్సువాడలో కార్మిక శాఖ సహాయ అధికారి కార్యాలయం వద్ద వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేసి అధికారి ఇబ్రహీం జుబేర్‌కు వినతిపత్రం అందజేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కామారెడ్డి రూరల్, జనవరి 7 : పట్టణంలోని దేవునిపల్లిలో ఉన్న సాయి శ్రీనివాస ట్రేడింగ్ మిల్లులో పీడీఎస్ రీసైక్లింగ్ జరుగుతుందన్న సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లయ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. రామచంద్రపురం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కామారెడ్డి సివిల్ సప్లయ్ డీటీతో కలిసి మంగళవారం రైస్‌మిల్లుపై దాడి చేశారు. అక్కడ పీడీఎస్ బియ్యంతో ఉన్న డీసీఎంను పట్టుకున్నారు. అందులో లావుడ్యా అరవింద్, డిరావత్ సురేశ్ డీసీఎంలో ఉన్న 162 క్వింటాళ్ల బియ్యాన్ని విక్రయిస్తున్నారని గుర్తించి వారిని పట్టుకున్నారు. డీటీ సివిల్ సప్లయీ కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు.

విద్యార్థిని చితకబాదిన ఘటనపై విచారణ

నాగిరెడ్డిపేట, జనవరి 7: మండల కేంద్రంలోని కేరళ పాఠశాలకు చెందిన రెండో తరగతి విద్యార్థి మ్యాకల రుత్విక్(7)ను టీచర్ చితకబాదిన ఘటనపై మంగళవారం ఎంఈవో భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. హెచ్ఎం నిర్మల జిమ్మి, విద్యార్థులతో మాట్లాడారు. జరిగిన ఘటనపై విచారించారు. విద్యార్థిని టీచర్ జూహి కొట్టింది వాస్తవమేనని ఒప్పుకున్నట్లు చెప్పారు. ఫీజు కోసం కొట్టలేదని, పరీక్షలో నిర్లక్ష్యం చేసినందున కొట్టామని వారు చెప్పారన్నారు. అనంతరం ఎంఈవో సాయి పబ్లిక్ స్కూల్‌ను సందర్శించారు. నివేదికతో పాటు పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రతిని జతచేసి జిల్లా విద్యాధికారికి పంపనున్నట్లు తెలిపారు.

డయల్ 100 దుర్వినియోగం

పెద్ద కొడప్‌గల్, జనవరి 7 : మండలంలోని సీతారాం తండాకు చెందిన బాబు అనే వ్యక్తి కొద్ది రోజులుగా డయల్ 100 నంబర్‌ను దుర్వినియోగం చేస్తున్నాడు. సదరు వ్యక్తిని మంగళవారం పట్టుకొని, మొదటి తప్పుగా భావించి లక్ష రూపాయల పూచీకత్తుపై తహసీల్దార్ దశరథ్ ఎదుట హాజరు పరచినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 7: అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ అల్లం మహేందర్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని గండిమాసానిపేట్ గ్రామానికి చెందిన సతీశ్‌కు చెందిన జేసీబీ, ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా మొరం తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకొని